సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 29 జూన్ 2024 | పేజీలు 9

# హనుమంత వాహనంపై సుందరరాజ కటాక్షం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న సుందరరాజ స్వామివారి అవతార మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం రాత్రి హనుమంత వాహనంపై స్వామివారు భక్తులను కటాక్షించారు. మధ్యాహ్నం కృష్ణ స్వామివారి ముఖమండపంలో సుందరరాజ స్వామివారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనాలతో వేడుకగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణ స్వామి వారి ముఖమండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి స్వామివారి హనుమంత వాహన సేవ వైభవంగా జరిగింది. కాగా శనివారం రాత్రిస్వామివారు గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ గోవింద రాజన్, సూపరిటెండెంట్ మధు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుభాష్, గణేష్, అర్చకులు బాబుస్వామి పాల్గొన్నారు.

### హోటళ్లలో సరసమైన ధరలతో

# నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలి

**టీటీడీ ఈఓ జె.శ్యామల రావు**



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలకు విచ్చేసే భక్తులకు మరింత నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని సరసమైనధరలకు అందించడమే టీటీడీ లక్ష్యమని ఈఓ జె.శ్యామలరావు తెలిపారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో శుక్రవారం సాయంత్రం ఈఓ, జేఈఓ వీరబ్రహ్మంతో కలిసి తిరుమలలోని పెద్ద, జనతా హోటళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈఓ మాట్లాడుతూ సరసమైన ధరలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి ప్రముఖమైన హోటళ్ల జాబితా రూపొందించడానికి ఇండియన్ క్యులినరీ ఇన్‌స్టిట్యూట్ అధ్యాపకులు చలేశ్వరరావు, తాజ్‌హోటల్స్(జిఎం) చౌదరి, సూచనలను ఆహ్వానించినట్లు తెలిపారు. ముందుగా తిరుమల ఎస్టేట్స్ స్పెషల్ ఆఫీసర్ మల్లిఖార్జున పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మిగతా 2లో

## చేయి చేయి కలుపుదాం

# చంద్రగిరిని అభివృద్ధి పథంలో నడిపిద్దాం

- అభివృద్ధే అజెండాగా అధికారులు, నాయకులతో సంప్రదింపులు
- అంతిమ సంస్కారం కోసం చక్కటి గోవిందధామం ఏర్పాటు చేద్దాం
- బ్రహ్మంగారి ఆలయం ముందున్న కోనేటిని ఆధునికరిద్దాం...
- ఎంజి బ్రదర్స్ లేఅవుట్‌లో ఉన్న పార్క్ స్థలంలో ఉద్యానవనం ఏర్పాటు
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎమ్మెల్యే పేరుతో వసూలు చేస్తే శాఖపరమైన చర్యలు
- చంద్రగిరిలోని అధికారులు, నాయకులతో సమీక్ష
- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని...





గత పది సంవత్సరాలుగా అభివృద్ధి ఆనవాళ్లు ఎరుగని చంద్రగిరిని అభివృద్ధి పథంలో నడిపించడానికి అధికారులు నాయకులు అందరూ చేయి చేయి కలపాల్సిన అవసరం ఉందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఏ పని ప్రారంభించాలన్న చంద్రగిరి నుంచి ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే గతంలో చెప్పిన మాట ప్రకారం శుక్రవారం అక్కడ పార్టీ నాయకులతో చర్చించి చేపట్టవలసిన అభివృద్ధి పనుల వివరాలను తెలుసుకున్నారు. నాయకులు తన దృష్టికి తీసుకొచ్చిన పనుల వివరాలన్నిటిని నమోదు చేసుకున్నారు.

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పట్టణం కొత్తపేట ఎంజి బ్రదర్స్ లేఅవుట్‌లో ప్రభుత్వానికి ఇచ్చిన రెండు ఎకరాల స్థలాన్ని సర్వే చేసి గుర్తించాలని అందులో చక్కటి గార్డెన్‌తో ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే పులివర్తినాని అధికారులతో చర్చించారు. చంద్రగిరి గ్రామదేవత మూలస్థాన ఎల్లమ్మ కొండ చుట్టూ తిరునాళ్లలో తోట ఉత్సవం నిర్వహించే పురాతన వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయఆవరణలో ఉన్న కోనేటిని ఎమ్మెల్యే పరిశీలించారు. చరిత్రకలిగిన పురాతన ఆలయ కోనేటిని మరమ్మతులు చేసి ఆధునీకరించాలని తెలిపారు. ఈ అభివృద్ధి మిగతా 2లో

# ఎర్రచందనం స్వాధీనం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తి ఫారెస్ట్ అధికారులు రాజీవ్ నగర్ ప్రాంతంలో 10లక్షల విలువ చేసి ఎర్రచందనం దొంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అటవీశాఖ అధికారి సతీష్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి అటవీశాఖ అధికారులకు ముందస్తు సమాచారం రావడంతో గురువారం రాత్రి 10 గంటల 30 నిమిషాలకు శ్రీకాళహస్తి శివారు రాజీవ్ నగర్ ప్రాంతం వద్ద పోలీసులు గస్తి నిర్వహిస్తూ ఉండగా అనుమానస్పదంగా వస్తున్న మహేంద్ర జైలో వాహనాన్ని తనిఖీలు చేయగా, అందులో 10 లక్షలు విలువచేసే 17 ఎర్రచందనం దుంగలు ఉన్నాయని వాటిని స్వాధీనం చేసుకొని, వాహనాన్ని నడుపుతున్న గుమ్మడిపూడి చెందిన మోహన్ అరివి అనే వ్యక్తిని అరెస్టు చేశామని, ఈ ఎర్రచందనం దుంగలు కేవీబీపురం పంచాయతీ కాట్రపల్లి నుంచి వస్తున్నట్లు సమాచారం ఉందని, తెలియజేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నామన్నారు. తలకోన భాకరాపేట అడవి ప్రాంతంలో ఇదేవిధంగా ముందస్తు సమాచారం ఉందని అక్కడ ఇప్పటికే పోలీసులు కూబింగ్ నిర్వహిస్తున్నారని, తెలియజేశారు. ఇకపై రోడ్లపై గస్తీలు కాకుండా అటవీ ప్రాంతంలో దాదాపు కొంతమంది పోలీసులతో వారానికి రెండు రోజులు ఎక్కడ దేక్కడ ఎర్రచందనం తరలిస్తున్నారని సమాచారం ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి కూంబింగ్ నిర్వహించే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని తెలియజేశారు. శ్రీకాళహస్తిలో రూ.10లక్షలు విలువ చేసే ఎర్రచందనాన్ని పట్టుకున్న అటవీ శాఖ అధికారులను అభినందిస్తున్నానని తెలియజేశారు.



### తిరుమల మొదటి ఘాట్‌లో

# ఏనుగులు హల్చల్



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో వాహన దారులు ఏనుగులను చూసి బెంబేలెత్తారు. గంట సేపు దారికి అటువైపు ఇటు వైపు తిరుగుతు భయభ్రాంతులను చేశాయి. టిటిడి అధికారులు పెట్రోలింగ్ సెక్యూరిటీ సిబ్బంది హారన్‌తో పెద్ద పెద్ద శబ్దాలు చేసి అడవిలోకి తరిమేసారు. కాసేపు ఏడో మైలు వద్ద టెన్షన్ వాతవరణం నెలకొంది ఘట్ రోడ్డ్‌లో వాహనాలు నిలిచి ట్రాఫిక్ జామైంది.

### కలవగుంట శివాలయంలో

# గుప్తనిధులు తవ్వకాలు

**పోలీసులకు ఫిర్యాదు చేసిన అర్చకులు**



వివరాలు 8లో

## అభయ ఆంజనేయ స్వామికి వెండి వితరణ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** బజారు వీధిలో ఉన్న అభయ ఆంజనేయస్వామికి ఎస్‌విఎంఎస్ బస్సు అధినేత ఆర్‌వి బాలాజీ కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం స్వామివారికి వెండి అభయ హస్తంను వితరణగా అందించారు. తానుఅభయ ఆంజనేయ స్వామి గుడికి వెండిఅభయ హస్తం ఇవ్వాలని కోరుకున్నానని అందులో భాగంగానే అందించామన్నారు. అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుటుంబ సభ్యులు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న ఆటో.. ఒకరి పరిస్థితి విషమం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని గడ్డవారిపల్లికి చెందిన గోపి(38) తాపీమేస్త్రీగా



పనిచేస్తున్నాడు.తన పనులు ముగించుకొని చౌడేపల్లి నుండి తన స్వగ్రామం గడ్డంవారి పల్లి కి వెళ్తుండగా ఇక రెండు నిమిషాలలో ఇల్లు చేరుతాడనగా గ్రామం ముందర గల చిన్న మలుపు వద్ద గడ్డం వారిపల్లి నుండి చౌడేపల్లి వైపు వస్తున్న అపే ఆటో నెంబర్ ఏ.పి 03 వై.7332 అనే నెంబర్ గల ఆటో వేగంగా గోపి వస్తున్న పల్సర్ నెంబర్ ఏ.పి.03 సి.వి 2637 గల బండిని ఎదురెదురు ఢీ కొనడంతో గోపికి తలకు,మెడకు తీవ్రమైన గాయాలయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 కు సమాచారం అందించారు. 108 సిబ్బంది గణేష్,చిట్టిబాబు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని క్షతగాత్రునికి ప్రథమ చికిత్స అందించి, మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళారు. అక్కడ డాక్టర్లు పరిశీలించి చికిత్స అందించడం జరిగింది. ఐనా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం తిరుతికి రెఫర్ చేశారు. చౌడేపల్లి పోలీసులు ప్రమాద స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు యస్సై తెలిపారు.

## ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని కలిసిన చిత్తూరు ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంకాలం పలమనేరు నియోజకవర్గ మాజీ మంత్రి, ఎమ్మెల్యే అమర్నాథరెడ్డిని చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీ నేతకు ఇవ్వడం హర్షనీయం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** టీడీపీ రాష్ట్ర అధ్యక్షునిగా పళ్ళా శ్రీనివాసరావు భాద్యతల



స్వీకరణ కార్యక్రమంకు బీసీ రాజ్యాధికార సమితి సౌత్ ఇండియా కోఆర్డినేటర్ గుత్తి త్యాగారాజు హాజరయ్యారు. మంగళగిరిలోని రాష్ట్ర టీడీపీ కేంద్ర కార్యాలయం నందు బీసీ నేత,టీడీపీ ఎమ్మెల్యే పళ్ళా శ్రీనివాసరావు ఈ రోజు రాష్ట్ర టీడీపీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్ర మంకు టీడీపీ రాష్ట్ర దేవాంగ సాధికారిక సమితి చైర్మన్ బీరక ప్రసాద్, సీనియర్ చేనేత నాయకులు, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తి కొండ ధనంజయారావు, ఏపీ టైలర్ అసోసియేషన్ మాజీ చైర్మన్ ఆకాశం గురుస్వామిల ఆహ్వానం మేరకు తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గంకు చెందిన వరదయ్యపాలెం నుండి బీసీ రాజ్యాధికార సమితి సౌత్ ఇండియా కో ఆర్డినేటర్ గుత్తి త్యాగరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పళ్ళా శ్రీనివాసరావు అభినందనలు తెలిపి,బీసీ లకు పెద్దపీట వేయడం శుభపరిణామం అని,ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం ప్రకటించారు. ఈ విషయంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేష్ ను కలసి రాష్ట్ర పగ్గాలు, బీసీ నేతకు పట్టివ్వడం పట్ల ధన్యవాదములు తెలిపారు. అనంతరం మాజీ మహిళా కమీషన్ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకురాలు నన్నపనేని రాజకుమారిని, మాజీ మంత్రి పరసారత్నం, తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షులు నరసింహయాదవ్‌ను, పలువురు టీడీపీ ముఖ్య నాయకులను కలిశారు. ఈ కార్యక్రమంలో శిరీష్ బాబు పాల్గొన్నారు.

## రేషన్ గోడౌన్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని స్థానిక పుత్తూరు ప్రభుత్వ రేషన్ గోడౌన్ శుక్రవారం తిరుపతి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ధ్యానచందర్ అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లకు సక్రమంగా రేషన్ సరఫరా చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పుత్తూరు తాసిల్దార్



శ్రీనివాస గౌడ్ సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్‌కు ఆదేశించా రు. ఏ డీలర్ అయిన సమస్యలు పైన ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గురుస్వామి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపుదాం చంద్రగిరిని అభివృద్ధి పథంలో నడిపిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

పనులకు అన్నిటికీ కావలసిన అంచనాలను రూపొందించి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. ప్రాధాన్యత క్రమంలో చేయవలసిన అభివృద్ధి పనులన్నీ వీలైనంత త్వరగా చేపడతామని చెప్పారు. చంద్రగిరి ఎన్నికల ముందు ఇంటింటి ప్రచారంలో ఇచ్చిన మాటప్రకారం గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి పాలన స్పష్టంగా కనబడాల్సిన అవసరం ఉందని, అభివృద్ధికి నోచుకోని చంద్రగిరికి ముఖ్యమంత్రి పెద్దాయన చంద్రబాబు నాయుడు సహకారం అందిస్తారని, యువనాయకుడు నారా లోకేష్ బాబు చంద్రగిరి అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని వివరించారు.

**సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఎమ్మెల్యే పేరుతో వసూలు చేస్తే శాఖపరమైన చర్యలు...** కష్టపడి పనిచేసి అందరికీ అన్నం పెట్టే రైతులు, సామాన్యుల దగ్గర నుంచి ఎమ్మెల్యే పేరుతో రిజిస్టార్ కార్యాలయంలో దోపిడీ చేయటం మానుకోవాలని పులివర్తి నాని ఎమ్మెల్యే అన్నారు. చంద్రగిరి పట్టణ ప్రాంతమంతా పరిశీలిస్తూ రిజిస్టార్ కార్యాల





యానికి ఎమ్మెల్యే చేరుకొని రిజిస్టార్ అధికారి, సిబ్బంది, దస్తావేజుల లేఖర్లతో మాట్లాడుతూ గతంలో రిజిస్టార్ కార్యాలయానికి వచ్చే రైతుల నుంచి ఎమ్మెల్యే పేరు చెప్పి మామూళ్లు వసూలు చేసేవారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఇప్పుడు కూడా చెవిరెడ్డి ఎమ్మెల్యే అనే భ్రమలో మీరు ఉన్నట్లు అనిపిస్తుంది. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకమీదట మామూలు పేరుతో రైతులను, మధ్యతరగతి వారిని సామాన్యులను ఇబ్బంది పెడితే సహించేది లేదన్నారు. తప్పు చేసిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

**నిన్నటి మాటకు నేడు కార్యరూపం...** గత వారం చంద్రగిరి పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో అధికారులతో మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన చంద్రగిరి శ్రీనివాస మంగాపురం మధ్యలో ఉన్న రహదారికి మరమ్మత్తులు ప్రారంభిస్తామని తెలిపారు. మాట ప్రకారం పనులు ప్రారంభించారు. రోడ్డు విస్తరణ పనులు కూడా చేపట్టడానికి చర్యలు చేపట్టనున్నామన్నారు అంతేకాక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శ్రీవారి మెట్టు మార్గం గుండా వెళ్లే భక్తులకు విశ్రాంతిభవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

**చంద్రగిరి అభివృద్ధి అజెండాగా ముందుకు సాగుదాం...** ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో భాగంగా అధికారులు, నాయకులతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం చంద్రగిరి పట్టణమంతా కలియ దిరిగి పలు అభివృద్ధి పనులను చేపట్టవలసిన ప్రదేశాలను గుర్తించారు. ఇందులో భాగంగా చంద్రగిరి పట్టణంలో మృతి చెందిన వారి అంతిమ సంస్కారాలు గౌరవప్రదంగా నిర్వహించుకోవటానికి స్వర్ణముఖి నది ఒడ్డున దింపుడు కల్లాం సమీపంలో రెండు చోట్ల గోవిందధామం ఏర్పాటు చేయడానికి స్థలాలను ఎమ్మెల్యే నాని పరిశీలించారు. వెంటనే జెసిబి యంత్రాలను ఉపయోగించి స్థలాలను శుభ్రపరచాలని కోరారు. నరసింగాపురం–మిట్టపాలెం మధ్యలో ఉన్న హాథిరంజి మఠం భూములను మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఆక్రమించుకొని చేపట్టిన నిర్మాణాలను పరిశీలించారు. అక్రమ కట్టడాలు, ఆక్రమణలు ఉంటే చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి పంచాయతీ మండల తాసిల్దారు మారుతి, ఎంపీడీవో వెంకట సాయి ప్రసాద్, ఇతర శాఖల అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్లలో సరసమైన ధరలతో నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

తిరుమలలోని హోటళ్ల గురించి వివరించారు.

**టీటీడీ ఐటి విభాగంపై సమీక్ష...** టీటీడీ ఐటి విభాగము భక్తులకు అందిస్తున్న వివిధ సేవల గురించి జియో బృందంతో ఆయన సమీక్షించారు. అనంతరం ఆలయ సిబ్బంది, పోటు కార్మికులతో సేంద్రియ ప్రసాదాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి, ట్రాన్స్‌పోర్ట్ (జిఎం) శేషారెడ్డి, ఐటీ మేనేజర్ నాదముని, జియో సంస్థ ప్రతినిధులు మోషిన్ అబ్బాస్, విజయ్ కుమార్, మంజీత్, పోటు కార్మికులు పాల్గొన్నరు.



# ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా స్పీకర్ ఎలా ఇస్తారు

### టీడీపీ తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.సుబ్బయ్య

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైసీపీ నాయకుడు జగన్ ప్రజలు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదని, ఏ పార్టీలూ ఎవరికీ ప్రతిపక్ష హోదా ఇవ్వవనే విషయాన్ని జగన్ తెలుసుకోవాలని టీడీపీ తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.సుబ్బయ్య వ్యాఖ్యానించారు. ఎవరిని ఎక్కడ కూర్చోబెట్టాలి అనేది ప్రజలే నిర్ణయి స్తారని, ఏ నిబంధన ప్రకారం చూసినా.. వైసీపీకి ప్రతిపక్ష హోదారాదని స్పష్టం చేశారు. అన్ని రాష్ట్రాల శాసన సభలు, పార్లమెంటరీ సంప్రదా యాలు, గతంలో స్పీకర్లు ఇచ్చిన మార్గదర్శ కాలను పరిశీలించినా ఇదే స్పష్టమవుతుందన్నారు. శాసన సభాపతికి జగన్ రాసిన లేఖను పరిశీలిస్తే ప్రజలిచ్చిన తీర్పును ఆయన ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారని అర్థమవుతోందని, రాష్ట్రంలో జీతాలు, భత్యాలు, పెన్షన్లు ఇచ్చే చట్టం ప్రకారం ప్రతిపక్ష హోదా వస్తుందన్నారు. మంత్రుల కన్నా ముందే ప్రతిపక్ష నాయకుడు ప్రమాణస్వీకారం చేయాలని జగన్ స్పీకర్కి రాసిన లేఖలో పేర్కొన్నారు. జగన్ ప్రతిపక్ష నాయకుడు కాదు. కేవలం ఆ పార్టీకి నాయకుడు. ఫ్లోర్ లీడర్ మాత్రమే అవుతారని అన్నారు. గతంలో



ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ తాను చిటికేస్తే చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా కూడా ఉండదని ఇదే శాసనసభ సాక్షిగా అనేకసార్లు చెప్పారని ఆయన ఎన్నిసార్లు చిటికెలు వేసినా చంద్రబాబు వెనకున్నవారు ఎవరూ ఎక్కడికీ వెళ్లలేదన్నారు. ఆయన మాటలను బట్టి ప్రతిపక్షహోదా ఉండాలంటే ఎంతమంది పార్టీ ఎమ్మెల్యేలు ఉండాలో తెలుసని అర్థమవుతోందన్నారు. ప్రజల తరపున వైసీపీ పోరాటం చేయాలని, ప్రజలు గుర్తిస్తే ప్రతిపక్ష హోదా దక్కొచ్చు అని వెల్లడించారు. ప్రతిపక్షహోదా కావాలని స్పీకర్కు లేఖలు రాసిన జగన్ పార్టీలను బెదిరిస్తేనో ప్రజల తీర్పును తప్పుపడితేనో ప్రతిపక్ష హోదా రాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. జగన్ ఏదోక వంకపెట్టి సభకు హాజరుకాకుండా ఉండాలని. ప్రజల నుంచి ఏదోలా సానుభూతి పొందాలని చూస్తున్నారని తెలిపారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం శ్రీకాళహస్తి చెందిన శ్రీ సాయి లక్ష్మీదేవి జ్ఞాపకార్థం కోసరం వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్‌కుమార్, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు





**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరుని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో తెలంగాణ ఎమ్మెల్సీ సుంకర రాజు, తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## కుప్పం సీఐని కలిసిన టీడీపీ కౌన్సిలర్లు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం సర్కిల్ ఇన్స్పెక్టర్ జిటి నాయుడును కుప్పం మున్సిపల్ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం సీఐ ఛాంబర్‌కు చేరుకున్న కౌన్సిలర్లు కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, కౌన్సిలర్లు జాకీర్, సురేష్, సోము, సెల్వం తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి సిఐ జిటీ నాయుడుకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. అనంతరం కుప్పం పరిదిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతర కృషి చేస్తానని సిఐ కౌన్సిలర్లకు వివరించారు.

## ఆలతూరు సచివాలయ తనిఖీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం ఆలత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న సచివాలయాన్ని డిఎల్‌ఏటిఓ డాక్టర్.వెంకటప్రసాద్ తనిఖీ నిర్వహించారు, గత వారం  ఇక్కడ వాటర్ శాంపుల్లో బయాలజీకల్ కంటామినేషన్ రావడం వలన తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. ఇక్కడ వాటర్ క్వాలిటీ టెస్టులు ఎలా చేస్తున్నారని పంచాయతీ కార్యదర్శి ఎం.ఎల్.జె.పి, ఏఎన్ఎంలు విచారించడం జరిగింది. డయేరియా పైన అప్రమత్తంగా ఉండాలని ఇప్పటినుంచి 2నెలల వరకు డయేరియా వ్యతిరేక మాతోత్సవం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఎప్పటి కప్పుడు పైప్ లైన్ లీకేజి కావచ్చు ట్యాంక్ క్లోరినేషన్ తప్పని సరిగా చేయవలసినదిగా ఆదేశాల జారీ చేయడమైనది. ఈ కార్యక్రమానికి సిహెచ్ఓ రాజేశ్వరి, త్యాగు పంచాయతీ కార్యదర్శి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ సిబ్బందికి యూనిఫాం పంపిణీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రుయా ఆస్పత్రిలోని ఎంఎన్ఓఎఫ్ఎన్ఓలకు ఆ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రవిప్రభు శుక్రవారం యూనిఫామ్ పంపిణీ చేశారు. రుయా ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రభు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధి నిర్వహణలో ఉన్నప్పుడు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించడంతోపాటు వారి ఐడెంటి కార్డును వేసుకోవాలని తెలియజేశారు. రోగులు వివిధ ప్రాంతాల నుంచి వస్తూ ఉంటారని, వారిని ఆప్యాయంగా పలకరించి వారికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడి రత్నాకర రత్న రాజు, ఏఆర్ఎంఓ డాక్టర్ హరికృష్ణ, హెల్త్ సూపర్వైజర్ కె ఆర్ ప్రకాష్ పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టిటిడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ నేతలు ఈఓను కోరారు. టీటీడీ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు అడసలపల్లి వాసు ఆధ్వర్యంలో శుక్రవారం ఈవో ఛాంబర్‌లో ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఈఓ జే.శ్యామలరావును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు పలు సమస్యలను ఈఓ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఉద్యోగులకు అందుబాటులో ఉంటా నని, ఎలాంటి సమస్యలనైనా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి మునివెంకట్ రెడ్డి, గోల్కొండ వెంకటేశం, డైరెక్టర్ చింతల శివకుమార్, డైరెక్టర్ బచ్చల హేమలత పాల్గొన్నారు.



# వ్యవసాయ కళాశాల కంప్యూటర్ ప్రయోగశాల ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల సాంఖ్యకశాస్త్ర విభాగం, శ్రీపద్మావతి వేంకటేశ్వర ఫౌండేషన్, ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అత్యధిక సౌకర్యాలతో కూడిన కంప్యూటర్ ప్రయోగశాలను శుక్రవారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి ప్రారంభించారు. వ్యవసాయ విద్యార్థులకు సైతం కంప్యూటర్ విద్యపై సంపూర్ణ అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ ప్రయోగశాలను ప్రారంభించినట్లు డాక్టర్ శారద లక్ష్మీదేవి తెలియజేశారు. విద్యార్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల సాంఖ్యక శాస్త్రంలో ఆధునికగణాంక విధానాలు ఆవశ్యకత ఉందని గుర్తించి ఈ ప్రయోగశాలను చేసినట్లు సాంఖ్యకశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మోహన్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెంజీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ పి.వి.సత్యనారాయణ, వ్యవసాయ కళాశాల డాక్టర్ ఎంవి రమణ, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పరిశోధన సంచాలకుల డాక్టర్ వి.సుమతి, పరిశోధన ప్రాజెక్టుల ప్రత్యేక అధికారి డాక్టర్ పి.సుధాకర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గెస్టు టీచర్లకు దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని శంకర్రాయలపేట గ్రామంలో గల మహాత్మాజ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో 2024–25వ విద్యా సంవత్సరానికి ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్, మ్యాథ్స్, తెలుగు, సబ్జెక్టుల్లో గెస్టు టీచర్లుగా పనిచేసేందుకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రదానాచార్యులు ఎ.జ్యోత్స్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పిజి, డిగ్రీ, బీఈడీలో ఇంగ్లీష్ మీడియంలో చదివి ఉండాలన్నారు. ఉపాధ్యాయ అనుభవం కలిగి, టెట్ పాసైన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. అభ్యర్థులు విద్యార్హతతో సాఫ్ట్ కాపీతో జూలై 3వ తేదీలోగా ఎంజెపిఎబి సిడబ్ల్యూఆర్ఈఐఎస్ పలమనేరు అట్రేట్ ఆఫ్ జిమెయిల్ డాట్‌కాంకు పంపాలన్నారు. వివరాలకు 9515764818 సంప్రదించాలన్నారు.

## జనరల్ మేనేజర్ పోస్టుకు దరఖాస్తులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ ఉద్యోగుల సహకార పరపతి సంఘంలో కాంట్రాక్టు పద్ధతిలో జనరల్ మేనేజర్‌గా పని చేసేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు అడసలపల్లి వాసు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ కేడర్‌లో పనిచేసి పదవీ విరమణ పొంది 65ఏళ్లలోపు వయస్సున్న వారు అర్హులన్నారు. జూలై 1తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ పరిపాలనా భవనంలో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలకు ఫోన్‌నంబర్లు 7780795330, 9959670942లను సంప్రదించాలని కోరారు.

## తిరుమలలో విశాఖ శారదా పీఠం ఆక్రమణలను తొలగించాలి



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో విశాఖ శారదాపీఠం ఆక్రమణలను టీటీడీ వెంటనే తొలగించాలని ఏపీ సాధుపరిషత్తు అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద సరస్వతి డిమాండ్ చేసారు. సాధు పరిషత్‌లోని స్వామిజీలు ఇవాళ శారద పీఠం యొక్క ఆక్రమణలను పరిశీలించారు. తిరుమలలో విశాఖ శారదా పీఠాన్ని వ్యాపార పీఠంగా మార్చేశారని, పీఠంలో ఒక్కరికి కూడా అన్నం పెట్టడం లేదని, పూజలు చేయడం లేదని, 4 అంతస్తులకు అనుమతి ఇస్తే 6 అంతస్తులు కట్టారని, గదులను భక్తులకు అధిక ధరలకు విక్రయించి దోపిడీకి పాల్పడుతున్నారని...5 వేల చ.గజాలకు అనుమతి ఇస్తే 10వేల చ.గజాల్లో నిభందనలకు విరుద్ధంగా జాగ్రత్త చర్యలు పాటించకుండా అక్రమ నిర్మాణం చేసి భక్తుల ప్రాణాలతో విశాఖ పీఠం వాళ్లు చెలగాటమాడుతున్నారని ఆరోపించారు..శారదా పీఠం ఆక్రమణలు కూల్చకపోతే ప్రాణంత్యాగాలకైనా సిద్ధమని స్వామిజీ అన్నారు. అనంతరం పీఠం వద్ద స్వామిజీలు దీక్షకు కూర్చున్నారు. దాంతో అక్కడికి చేరుకున్న టీటీడీ రెవెన్యూ అధికారులు మీ అభ్యంతరాలు, డిమాండ్‌లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని త్వరలో పరిష్కరిస్తామని నచ్చచెప్పడంతో స్వామిజీలు దీక్ష విరమించారు.

## ముస్లిం మహిళకు ఆర్థిక సాయం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పూసలవీధి ఓ పేద ముస్లిం మహిళ కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న టీడీపీ మహిళ కార్యకర్త షేక్‌నీలు వైద్య నిమిత్తం ఆమెకు మందులు నగదులను అందజేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ మాట్లాడుతూ ఎవరైనా దాతలు ఉంటే తమ సహాయం అందజేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ కార్యకర్త షేక్.ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న నటి హేమ



**తిరుమల, మేజర్‌న్యూస్:** సినీనటి హేమ శుక్రవారం శ్రీవారి దర్శనం చేసుకున్నారు. శ్రీవారి దర్శనం బాగా జరిగిందన్నారు. రేవ్ పార్టీ కేసులో షరత్తులతో కూడిన బెయిల్‌పై ఉన్న హేమ మాట్లాడుతూ రేవ్ పార్టీపై అనేక కథనాలు మేరె రాశారు, మీకే తెలియాలి అంటూ సెటైర్ వేశారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

### పాల్గొన్న శంకర నేత్రాలయ చెన్నై వైద్య బృందం



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం మండలం చిన్నపాండూరు గ్రామ పంచాయతీ సచివాలయ ఆవరణంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించడం జరిగినది. ఉచిత కంటి వైద్య శిబిరానికివిశేష స్పందన సుమారు 164మంది కంటి సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి పరీక్షలు నిర్వహించగా వరదయ్యపాలెం మండలం, సత్యవేడు మండలం పరిసర గ్రామాలు చిన్న పాండూరు, రాచర్ల, వెంకటాపురం, అంబికాపురం, పాండూరు, తొండంబట్టు, బత్తలవల్లం, ఇరుగుళం, మాధనపాలెం గ్రామ పంచాయతీల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరికి చెన్నై శంకర్ నేత్రాలయ మిషన్ ఫర్ విజన్ వైద్య బృందంతో కంటి పరీక్షలు చేయడం జరిగినది వారిలో కంటికి ఆపరేషన్ నిమిత్తం సుమారు 54మంది ఆపరేషన్‌కు ఎంపికైన ప్రజలు అందరికి విచ్చేసిన ప్రజలకు కూడా మధ్యాహ్నం సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈకార్యక్రమానికి దాతలు వేముల నాగార్జున, ఇరుగుళం బండారి, జయశంకర్ రెడ్డి, చిన్న పాండూరు సర్పంచ్ శ్యామల సుబ్రహ్మణ్యం, రాచర్ల ప్రాదేశిక నియోజకవర్గం ఎంపీటీసీ భువనేశ్వరిహరి, పాండూరు ఆంజనేయులు రెడ్డి, కాపు బలిజ సంఘం విజయ్ కుమార్, యస్విన్,వైస్ సర్పంచ్ మహేంద్ర శంకర్ నేత్రాలయ వైద్య బృందం ఆప్తమాలజిస్ట్ ముని, రాము, లీజిరాజ్, అల్ఫోన్సా, ఆశావర్కర్లు మునిలక్ష్మి, పుష్పలత, రెడ్డి లత, సుజాత, రాచర్ల రెడ్డి రవికుమార్, కిషోర్ పాల్గొన్నారు.



మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే థామస్

# ప్రతి ఒక్కరూ మినరల్ వాటర్‌ను ఉపయోగించుకోవాలి-ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు మినరల్ వాటర్ ను వినియోగించుకోవాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. శుక్రవారం మండలంలోని గంటవారిపల్లి పంచాయితీ కానికాపు రం గ్రామంలో ఏర్పాటు చేసిన తాగునీటి మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే థామస్ పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మినరల్ వాటర్‌ను వినియోగించుకునే విధంగా ప్రణాళికలను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. తన పుట్టిన రోజును పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో గంటా వారి పల్లి సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, గంగాధర నెల్లూరు తెలుగు యువత అధ్యక్షుడు గురుశాల కిషన్, గంటవారిపల్లి తెలుగు యువ నాయకుడు బండి విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు గాలి బాబు నాయుడు, చాణిక్య ప్రతాప్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# కోటమ్మ తల్లి దర్శనానికి పోటెత్తిన భక్తులు

**కోట, మేజర్ న్యూస్:** పట్టణంలో గ్రామ దేవత కోటమ్మతల్లి అమ్మ వారి ఆలయా నికి భక్తులు శుక్రవారం అధిక సంఖ్యలో హాజరై అమ్మావారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నల్లప రెడ్డి జగన్మోహన్ రెడ్డి – లక్ష్మీకవితమ్మ దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వినియోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ శుక్రవారం నిర్వహిస్తున్న ఈ అన్న ప్రసాద వినియోగ కార్యక్రమంలో భాగంగా ఈశుక్రవారం కోటమండలం తిమ్మానాయుడు పాలెం గ్రామానికి చెందిన తిరుమూరు వీర రాఘవయ్య, బుజ్జమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు చంద్రయ్య, సుబ్రహ్మణ్యం, శంకరయ్య, శివయ్య, ఫరందామయ్య, కుమార్తె సరోజనమ్మ ఉభయ దాతలుగా వ్యవహరించారు. అమ్మవారి దర్శనార్థం ఆలయానికి వచ్చిన వందలాది మంది భక్తులు ఈఅన్న ప్రసాదాన్ని సద్వినియోగంచేసుకున్నారు. దాతలకు శ్రీకోటమ్మతల్లి ఆశీస్సులు ఉంటాయని శ్రీషిరిడిసాయి అక్షయసేవాసమితి అధ్యక్షులు అల్లం రమణయ్యచెప్పారు. అనంతరందాతలకు జగన్మోహన్ రెడ్డి దంపతులు ఆలయ సత్కా రాన్ని అందించారు. ఈకార్యక్రమంలో తిమ్మ నాయుడు పాలెం మాజీ సర్పంచ్ మూర్తిఆనంద్, వాకాటి బాలకృష్ణరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, పల్లుమల్లు వెంకట కృష్ణారెడ్డి, ఆవుల సుబ్బయ్య, వెంపులూరుబాబురావు, పన్నగ సాయి, శరవణన్, సుధాకర్స్వామి,శ్రీరాంసుధాకర్, బాలు, కృష్ణయ్య, ఆలయ కమిటీ సిబ్బంది నాగేశ్వరరావు, సాయి, వెంకట కృష్ణయ్య, కుమార్, సుదీర్, సందీప్, కొసనకోటేశ్వరరావు, రామయ్య, ఆలయ పూజారి కృష్ణయ్యపాల్గొన్నారు.

## అమరావతి నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

**కుప్పం, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గం రెండు రోజుల పర్యటనలో భాగంగా అమరావతి నిర్మాణం కోసం రిటైర్డ్ సీఐ పోలీస్ జి.రాజేంద్ర ప్రసాద్ నాయుడు, సతీమణి జి.ఎన్ అమరజ్యోతి సమేతంగా పిఈఎస్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎంకి అమరావతి అభివృద్ధి నిర్మాణం కోసం రూ.లక్ష చెక్కు అందజేశారు.



# అరాచకాలకు కేరాఫ్ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి

- ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు
- పిన్నెల్లి అరెస్ట్ అరాచక శక్తులకు ఓ గుణపాఠం
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** వైకాపా నాయకుడు మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరాచకాలకు కేరాఫ్ అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీ ల తెలిపారు. శుక్రవారం స్థానిక టిడిపి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సురేంద్ర కుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు వైకాపా అధికారంలో ఉన్న కాలంలో, రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి అరాచక శక్తులకు అండగా ఉండడంతో మాచర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన అనుచర గణంతో అరాచకాలకు, హత్యలకు, విధ్వంశాలకు అడ్డు అదుపు లేకుండా కొనసాగించారు. పోలీసు, రెవెన్యూ, తన అధికార గణాన్ని తన గుప్పెట్లో ఉంచుకుని అరాచకాల స్వైర విహారం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మే 13వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికలలో మాచర్ల నియోజకవర్గం లోని పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రం లోకి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చొరబడి స్వయంగా ఈవీయంను కిందవేసి ధ్వంసం చేయడం ఓటర్లు, పోలింగ్ సిబ్బంది, పోలింగ్ అధికారులు కళ్లారా చూసారు, అడ్డుకోబోయిన టిడిపి ఏజెంట్ పై తన గూండాలు దాడి చేసి గాయపరిచారు. అడిగిన మహిళా వోటరును తీవ్రంగా బెదిరించారు. ఆయన అరాచకాలకు భయపడిన పోలింగ్ అధికారులు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఈవీయం ను ధ్వంసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు .అయితే ఆ వీడియో బయటకు రావడం , ప్రజలంతా చూడటం , పత్రికలలో రావడంతో ఎన్నికల సంఘం సీరియస్ గా తీసుకోవడంతో పోలీసులు తప్పని పరిస్థితిలో ఆయనను కేసులో ముద్దాయి గా చేర్చారు. తమపై కేసులు రిజిస్టర్ కావడంతో అరెస్ట్ తప్పదని అజ్ఞాతంలో కి వెళ్ళిపోయి హై కోర్ట్ ను ఆశ్రయించి కౌంటింగ్ కోసం తాత్కాలిక బైలుపొంది బయటకు వచ్చారు . ముందస్తు బెయిల్ రాకపోవడంతో ఇక అరెస్ట్ రిమాండ్ కు



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్

పోక తప్పలేదు. టిడిపి కార్యకర్త ?తోట చంద్రయ్యను నడిరోడ్డుపై పీకకోసి చంపించారు ,
కంచర్ల జల్లయ్య ఇంటిపై అర్ధరాత్రి దాడి చేసి హతమార్చారు. ?ఎన్నికల పనితీరును పరిశీలించడానికి వెళ్లిన టిడిపి టిడిపి రాష్ట్ర నాయకులు బోండా ఉమా , బుద్ధా వెంకన్న , హైకోర్టు లాయర్ కిషోర్ లపై ఆయన అనుచరులు దాడి చేసి హత్యాయత్నానికి తెగబడ్డారు, ?మాచర్ల టిడిపి ఇంచార్జి జూలకంటి బ్రహ్మ రెడ్డి ఇళ్లు , పార్టీ ఆఫీసును తగలబెట్టారు. పల్నాడు జిల్లాను ఒక రావణ కాష్టం గా మార్చిన పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి తాను చేసిన దౌర్జన్యాలకు అరెస్ట్ కాబడితే వైకాపా నాయకులు అంబటి రాంబాబు, పేర్నినాని లాంటి నాయకులు కూటమి ప్రభుత్వం కక్ష కట్టి అరెస్ట్ చేయించింది అని అరాచకాలకు పాలపడుతున్నారు. అని మాటలాడటం హాశ్యాస్పదం, విడ్డూరం. అరాచకాలు, కక్ష సాధింపులు లాంటి మాటలు మాట్లాడే అర్హత, నైతిక హక్కు వైకాపా నాయకులకు లేదన్నారు ప్రజాస్వామ్యాన్ని అపహాష్యం చేస్తూ ప్రజాతీర్పును అవహేళన చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇలాంటి అరాచక శక్తులకు ఈ అరెస్ట్ ఓ గుణపాఠం ఇలాంటి అరాచక శక్తులకు ఈ అరెస్ట్ ఓ గుణపాఠం అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 15 మంది వాహనదారులకు జరిమానా

## - ట్రాఫిక్ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులకు భారీ జరిమానా విధించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శుక్రవారం నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఇందులో 15 మంది ముద్దాయిలను 4వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు లో హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10వేలు చొప్పున 15 మందికి లక్ష 50 వేలు జరిమానా విధించారు. అలాగే నగరంలోని రోడ్డుకి రెండువైపులా బుట్టలు, గంపలు, తోపుడు బండ్లు పెట్టుకొని వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తూ ట్రాఫిక్‌కు అవాంతరాలు కలిగిస్తున్న 44 మందికి ఒక్కొక్కరికి రూ.200ల చొప్పున మొత్తం రూ.8800లను జరిమానా విధించినట్లు ట్రాఫిక్ డిఎస్పి రమణ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిఎస్పి రమణకుమార్ మాట్లాడుతూ నగరంలో ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని, నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసుల పనితీరుపై ఎస్పీ అభినందించి నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బాధ్యతతో నిధులు నిర్వహించాలని సూచించారు. మరోవైపు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి శిక్ష పడేటట్లు కృషిచేసిన తిరుపతి ట్రాఫిక్ డిఎస్పి రమణ కుమార్, ట్రాఫిక్ పోలీసులను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించారు.

# టీడీపీ రాష్ట్ర అధ్యక్షునికి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శుభాకాంక్షలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన పల్లా శ్రీనివాస్ యాదవ్ కు టీడీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో శుక్రవారం మంగళగిరి లోని రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాస్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, టిడిపి పార్టీకి బీసీలు ఎన్నటికీ అండగా ఉంటారని, బీసీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి మరో మారు నిరూపించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, రాష్ట్ర యాదవ సాధికార కమిటీ కన్వీనర్ మణి గోపాల్ యాదవ్, జిల్లా కార్మిక కార్యదర్శి జయచంద్ర నాయుడు, యాదమరి మండల పార్టీ అధ్యక్షులు మొరార్జీ యాదవ్,బాబు నాయుడు, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు విజయేంద్ర యాదవ్, పూతలపట్టు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, మహేష్ యాదవ్, రాధాకృష్ణ, దేవేంద్ర, మురళి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎంలు, గోదామును తనిఖీ చేసిన కలెక్టర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** 2024 ఎలక్షన్లలో ఉపయోగించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్ర పరిచి గోదామును జిల్లా కలెక్టర్ ధ్యాన చంద్ర పరిశీలిం చారు. శుక్రవారం రాజకీయ పార్టీల నాయకులతో కలసి తిరుపతి జిల్లా, రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోదాము నందు ఈవీఎం యంత్రాలు, వివి ప్యాట్, బి యులను భద్రపరిచి గోదాములో భద్రతా, సిసి కెమెరాల ఏర్పాటును, ప్రతి నెల తనిఖీలో భాగంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ. పెంచల్ కిషోర్, ఈవిఎం గోదాము ఇంఛార్జి, ఎస్‌డిసి కోదండ రామిరెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచండి

**- జిల్లా నీటి యాజమాన్య సంచాలకులు బండారు సుబ్రహ్మణ్యం**
**- ఫీల్డ్ అసిస్టెంట్ల పురోగతికిని పెంచుకోవాలి**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మండలంలోని ప్రతి పంచాయతీలో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచి వారికి ఉపాధి కల్పించే బాధ్యత ప్రతి ఒక్క ఫీల్డ్ అసిస్టెంట్ పై ఉందని జిల్లా నీటి యాజమాన్య సంచాలకులు బండా రు సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం పెనుమూరు మండలంలోని పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సంద ర్భంగా వారు మండలం గుత్తావాండ్ల ఊరు, గ్రామపం చాయతీ నందు చెరువు పూడిక తీత పనులను, సాతంబా కం గ్రామపంచాయతీ నందు ఫిష్ పాండ్ పనులు, కావూరి వారి పల్లి గ్రామపంచాయతీ నందు మినీ అమృత్ సరోవర్ పాండ్ రామకృష్ణాపురం గ్రామపంచా యతీ నందు ఫీడర్ కాలువ పనులు పరిశీలించడం జరి గింది. పనుల వద్ద ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు పనులు చేయడం వలన భూగర్భ జలాలు అభివృద్ధి పరుచుకోవచ్చని అలాగే ఉపాధి హామీ పనులకు సకాలం లో బిల్లులు చెందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకు న్నారు. రోజువారి వేతనం ఎంత వస్తున్నది అడుగగా వేతనదారులు రోజుకు 202 రూపాయలు వేతనం వస్తున్నదని వేతనాలు కూడా అందుతున్నాయని ఉపాధి హామీ వేతనదారులు సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం ఉపాధి హామీ కార్యాలయంలో క్షేత్ర సహాయ కులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ప్రతి క్షేత్ర సహాయకుడు కూడా గ్రామపంచాయతీ నుండి కూలీలను సమీకరించి మండలంలో సోమవారం నుంచి 3000 వేలమంది పనిచేయవలెనని, సరాసరి సగటు వేతనం కూడా ప్రతి గ్రామపంచాయతీలో కూడా 275 రూపాయలు తగ్గకుండా రావాలని, క్షేత్ర సహాయకులు సక్రమంగా పని చేయకుండా పని దినాలు పెంచని వారిపైన తగు చర్యలు తీసుకుంటామని, మండలంలో పండ్లతోట్ల పెంపకానికి 400 ఎకరాలు సన్న చిన్న కారు రైతులకు అంచనాలు తయారు చేసి పరిపాలన ఉత్తర్వులకు పంపాలని తర్వాత ఉపాధి ఆఫీసులో రికార్డ్స్ పరిశీలించడం జరిగినది. సోషల్ ఆడిట్ బృందంవారు మండలానికి వస్తారు కావున రికార్డ్స్ అన్నీ కూడా అప్డేట్ చేసి సకాలంలో ఇవ్వాలని ఉపాధి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ప్రో గ్రాం అధికారి వెంకటేశ్వరావు, అదనపు ప్రోగ్రాం అధి కారి, మీనాకుమారి, ఈసీ సతీష్, సాంకేతిక సహాయ కులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.




గుత్తావాండ్లవూరు గ్రామంలో ఉపాధి హామీ పనులు పరిశీలిస్తున్న నీటి యాజమాన్య సంచాలకులు బండారు సుబ్రహ్మణ్యం, హామీ కార్యాలయంలో పలు రికార్డును పరిశీలిస్తున్న ఏపీడి సుబ్రహ్మణ్యం

# రుణ వితరణలో దేశంలో తెలుగు రాష్ట్రాలే ప్రథమ స్థానం

**- ఇండియన్ బ్యాంక్ మెగా రుణా మేళాలో అధికారులు**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఎస్‌హెచ్‌జి రుణ వితరణలో దేశంలోనే తెలుగు రాష్ట్రాలు ప్రథమ స్థానంలో నిలిచిందని ఇండియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ ఆర్ బి డివి చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం కచ్చాపి ఆడిటోరి యంలో ఇండియన్ బ్యాంకు ఆధ్వర్యంలో ఎస్ హెచ్ జి రుణమేళాను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఇండియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ ఆర్‌బిడివి చంద్రశేఖర్, ఫీల్డ్ జనరల్ మేనేజర్ జి రాజేశ్వర్ రెడ్డి, తిరుపతి మెప్మా పిడి ఎ రాధమ్మ, చిత్తూరు డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసి, తిరుపతి జోనల్ మేనేజర్ ఎం సెల్వరాజ్, డిప్యూటీ జోనల్ మేనేజర్ బాల చంద్ర మోహన్ పాల్గొని మాట్లాడారు. ఇండియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్ హెచ్ జి రుణ వితరణలో దేశంలో మన తెలుగు రాష్ట్రాలే ప్రథమ స్థానంలో ఉన్నాయన్నారు. అలాగే ఎస్ హెచ్ జి సభ్యుల కోసం లక్షపతి దీదీ పథకం ద్వారా రూ. 5 లక్షలు వరకు రుణ సదుపాయం కల్పించామన్నారు. ఇండియన్ బ్యాంక్ ఎఫ్ జి ఎం రాజశేఖర్ మాట్లాడుతు వివిధ పిడి ల సహకారాన్ని ప్రశంసించారు. ప్రతి ఎస్‌హెచ్‌జి సభ్యురాలు ఇండియన్ బ్యాంక్ మొబైల్ యాప్ ఇండ్ స్మార్ట్ నువు విరివిగా ఉపయోగించుకోవాలని కోరారు. తిరుపతి మెప్మా పీడీ రాధమ్మ మాట్లాడుతు బ్యాంకు రుణాలను సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా బాలోపేతం కావాల్సిందిగా విన్నవించారు.



బ్యాంక్ మొబైల్ యాప్‌ని బాగా ఉపయోగించమని కోరారు. తిరుపతి డిఆర్‌డిఎ పిడి ప్రభావతి మాట్లాడుతు ఇంత పెద్ద ఎత్తున రుణ వితరణ కార్యక్రమం చేసిన ఇండియన్ బ్యాంక్ ని కొనియాడారు. వారికి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. చిత్తూరు డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసి మాట్లాడుతు చక్కటి అర్థిక ప్రణాళికతో ప్రతి బృందం సభ్యురాలు అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ ఎఫ్ జి ఎం ఓ పరిధిలో వివిధ బ్యాంకు జోన్లు మొత్తంగా రూ. 610 కోట్లు ఒకరోజులో రుణ వితరణ చేశారు. అందులో జోనల్ వారిగా తిరుపతి 205 కోట్లు, అమరావతిలో 75 కోట్లు, విజయవాడలో 90 కోట్లు, కరీంనగర్లో 90 కోట్లు, రాజమండ్రి 85 కోట్లు, విశాఖపట్నం 70 కోట్లు, హైదరాబాద్ 45 కోట్లు రూపాయలను వితరణ చేసినట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ ఎస్ హెచ్ జి లను ఘనంగా సత్కరించారు.

## వేడుకగా శ్రీపద్మావతి కళావేదిక ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీపద్మావతి కళావేదికను శుక్రవారం వేడుకగా ప్రారంభించారు. ఇదే పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురా లుగా పని చేస్తున్న ఎన్.భారతి తన సొంత నిధులు రూ. మూడు లక్షలను వెచ్చించి విద్యార్థుల సౌకర్యార్థం కళావేది కను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి విశేఖర్ విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఆరంభించి మాట్లాడారు. పదవీ విరమణ చేస్తున్న భారతి, ఏపీఎస్పీడీసీఎల్‌లో చీఫ్ జనరల్ మేనేజర్‌గా పదవీ విరమణ పొందిన టి.హనుమత్ ప్రసాద్ దంపతులు తమ సొంత నిధులతో కళావేదిక ఏర్పాటు అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు మురళి, పాల్గొన్నారు.



# ఆరోగ్యమే మహాభాగ్యం

## వర్షాకాలంలో ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం : ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరుకార్పొరేషన్ మేజర్‌న్యూస్:** ఆరోగ్యమే మహాభా గ్యం చిత్తూరు నియోజక వర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. "స్టాప్ డయేరియా క్యాంపెయిన్ 2024" కార్యక్రమంలో భాగంగా నగరంలోని స్థానిక గిరింపేట నందుగల నగర పాలక సంస్థ పాఠశాలలో నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చేతులు శు భ్రపరచడంపై అవగాహన కార్యక్రమాన్ని నగర పాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో డయేరియా, మలేరియా వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా కాచి చల్లార్చిన నీరు తాగడం, శుభ్రమైన తాజా ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. విద్యార్థులంతా వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన పెంచుకోవాలని, ఇంటి వద్ద శుభ్రత పాటించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కమిషనర్ డాక్టర్ జె అరుణ మాట్లాడు తూ వర్షాకాలం నేపథ్యంలో డయేరియా వంటి వ్యాధులు వ్యాపించకుండా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అన్ని వార్డుల్లో డయేరియా నియంత్రణ చర్యలు జరుగుతున్నా యని వివరించారు. వ్యాధులు రాకుండా విద్యార్థులు ప్రతిరోజూ భోజనానికి ముందు, తరువాత చేతులు శు భ్రంగా కడుక్కో వాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ డిఈవో చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్ని పాఠశాలలో హ్యాండ్స్ వాష్ కార్యక్ర మాలను కచ్చితంగా నిర్వహిస్తున్నట్లు సిబ్బందికి సూచిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేతులను పూర్తి స్థాయిలో శుభ్రం చేసుకోవడం ఎలా అనే విషయాలపై వైద్యాధికారి స్వయంగా చేసి చూపించారు. చేతుల శుభ్రప రిచే ఆరు ప్రక్రియలను ఎమ్మెల్యే, కమిషనర్, ఇతర అధికా రులు, విద్యార్థులతో కలిసి చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, ఎంఈవోలు సెల్వరాజ్, మోహన్, హెచ్‌ఎం రమేష్ బాబు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, నగరపాలక అధికారులు పాల్గొన్నారు.

**విద్యార్థులను సమస్యలు అడిగి మరీ పరిష్కారించారు.**

గిరింపేట ఉన్నత పాఠశాలలో "స్టాప్ డయేరియా క్యాంపె యిన్ -2024, కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్.. విద్యార్థులతో ఇష్టగోష్టిగా మాట్లాడారు. స్వయంగా ఎమ్మెల్యే విద్యార్థులను పిలిచి వారి యోగక్షేమాలు అడిగారు. ఏం చదువుతున్నారు. తల్లిదండ్రులు ఏం చేస్తుంటారు, పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా, ఇంకా ఏమైనా సౌకర్యాలు కల్పించాల్సి ఉందా అని అడిగారు. ఎమ్మెల్యే స్వయంగా సమస్యల అడగడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. నగర శివారు లోని కొత్తపల్లి, వైయస్సార్ కాలనీ, ప్రశాంత్ నగర్ తదితర ప్రాంతాల నుండి పాఠశాలకు రావడానికి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే అక్కడికక్కడే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి విద్యార్థులు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలో క్రాఫ్ట్ టీచర్ ఉన్నారని, అయితే టైలరింగ్ మిషన్ లేకపోవడంతో క్రాఫ్ట్ పాఠ్యాంశాలు నేర్చుకోలేకపోతున్నట్లు విద్యార్థులు చెప్పగా టైలరింగ్ మిషన్ అందిస్తానని హామీ ఇచ్చారు.

**పిల్లలకు అన్నం వడ్డించి వారితో కలిసి భోజనం చేసిన గురజాల**

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాఠశాలలోని మధ్యాహ్న భోజనశాలను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు. అనంతరం విద్యార్థుల తో పాటు భోజనాన్ని వారితో కలిసి వరుసలో కూర్చుని భోంచేశారు. కమీషనర్ డా జె అరుణ, ఇతర అధికారులు విద్యార్థులతో పాటు భోజనం చేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు మిఠాయి లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా, జనసేన, భాజపా పార్టీల నాయకులు పాల్గొన్నారు.






విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న నియోజకవర్గం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం, విద్యార్థినికి భోజనం తినిపిస్తున్న దృశ్యం, వారితో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే, కమిషనర్

## బోయకొండలో సంప్రదాయబద్ధంగా రాహుకాల అభిషేక పూజలు



చౌడేపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రెండవ ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీబోయకొండ గంగమ్మ ఆలయంలో సంప్రదాయబద్ధంగా రాహుకాల అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి పేర్కొన్నారు. శుక్రవారం అమ్మవారి ఆలయంలో రాహుకాల అభిషేకాలు జరిగాయి. రాహుకాల అబిషేకాలు నిర్వహిస్తే తమకు ఎంతో మేలు జరుగుతుందనేది భకుల ప్రగాఢ విశ్వాసం అన్నారు. అదేవిధంగా బోయకొండ గంగమ్మ వారిని దర్శించుకోవడానికి ప్రతిరోజు సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తుంటారని, వారికి సులభంగా అమ్మవారి దర్శనం,మెరుగైన సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రమౌళి, సిబ్బంది పాల్గొన్నారు.

## వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని, వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. అశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## గురుకులంలో చిన్నారులకు పుట్టిన రోజు వేడుకలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గాంధీనగర్‌లోని మిని గురుకులంలో చిన్నారుల పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. 4 శుక్రవారం ఉదయం శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు రోటేరియన్ పిహెచ్ఫ్ డాక్టర్ శ్యామసుందరరావు దాతృత్వంతో మినీ గురుకులం నిర్వహించారు.



గురుకులంలోని విద్యార్థినులకు పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ చిన్నారులకు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం హెడ్ మాస్టర్ మేరీ ప్రియత, ఉపాద్యాయునులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాలిచర్లవారిపాళెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శివరామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందుతున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శివరామిరెడ్డి సేవలను వక్తలు కొనియాడారు. ముఖ్య అతిధులుగా మాజి తూర్పుకనుపూరు ముత్యాలమ్మ ట్రస్ట్ బోర్డు మాజి ఛైర్మెన్ వరిదిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ రాజేనేని శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సుధాకర్, శివసుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, మాధవయ్య, సురేంద్ర, వివి కుమార్, మంజుశ్రీ, కళ్యాణి, ప్రజేంద్రరెడ్డి, శ్రీనివాసులు, గ్రామ ఉప సర్పంచ్ ఇస్మాయల్. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో అవంతి



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇందిరానగర్ పంచాయతి సమీపంలోని రహదారి ఘోరంగా పాడు కావడంతో అక్కడ నివసిస్తున్న ప్రజలు అవంతి ఫ్యాక్టరీ ఎండీ దనేకుల వాసుదేవరావు దృష్టికి స్థానికులు కొందరు తీసుకెళ్ళారు. ప్రజల సౌకర్యార్థం గ్రావెల్ తోలి శుభ్రపరిచినారు. అంతేగాక రెండు పంచాయతీల ప్రజలు ఎన్టీఆర్ నగర్, తెనాలి వారు, గొట్టి ముక్కల రాధాకృష్ణమూర్తి, అవంతి యండికి ధన్యవాదాలు తెలియజేశారు.

## వ్యక్తి ఆత్మహత్య



**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** స్థానిక కూరిపల్లి పంచాయతీ కేజీ సత్రం గ్రామానికి చెందిన పీ. హేమాద్రి కొడుకు పి. చిరంజీవి (35) గత కొంతకాలంగా మనస్థాపంతో మందుకు బానిసై శుక్రవారం ఐదున్నర గంటల ప్రాంతంలో తన ఇంటిలో ఎవరు లేని సమయంలో వంటగదిలో ఉరి వేసుకుని చనిపోయాడు. సంఘటన స్థలానికి చేరుకున్న మండల పోలీసులు మృతదేహాన్ని బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం తదుపరి వారి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని పోలీసులు అందించారు. ఈ కేసును ఏఎస్ఐ మల్లప్ప విచారణ చేస్తున్నారు.

# నాడు నేడు పనుల అక్రమాలపై లోకాయుక్తలో ఫిర్యాదు

**- ఆగస్టు 14 తారీకు లోపు పూర్తి నివేదికతో**
**చిత్తూరు డిఇఓ హాజరుకావాలని ఆదేశం**



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మఠం ఉన్నత పాఠశాలలో నాడునేడు పనులలో చాలా అవినీతి అక్రమాలకు జరిగాయని లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. నాడు నేడుపనులలో ధనార్జన ధ్యేయంగా పాఠశాల అభివృద్ధిని గాలికి వదిలేసి లక్షల్లో తప్పుడు రికార్డు దొంగ బిల్లులు పెట్టుకుని స్వాహా చేశారని ఫిర్యాదు చేశారు. వివరాల్లో కెళితే చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం మఠం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నటరాజ్ రెడ్డి ఒక మాజీ ప్రజా ప్రతినిధి అండదండ ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాడు నేడు పనుల్లో తప్పు డు బిల్లులు రికార్డులు సృష్టించి స్వాహా చేశారని, శాంతిపురం మండలం సంబంధిత అధికారులకు ఈ విషయంపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోలేదు అన్నాను. అందుకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోకాయుక్త కమిషన్ ఫిర్యాదు చేయడంతో స్పందించిన యంత్రాంగం ఆధారాలు తీసుకుని కేసు నెంబర్ 1163/2024 ఆగస్టు 14 వ తారీకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. నాకు నేడు పనులు పూర్తిగా ఒక ప్రత్యేక విచారణ కమిటీ నియమించి ప్రధానోపాధ్యాయుడు నటరాజ్ రెడ్డిని సస్పెండ్ చేయాలని పాఠశాల కమిటీ మెంబర్ దేవరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే థామస్ పుట్టినరోజు వేడుకలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ విఎం థామస్ పుట్టినరోజు వేడుకలు మండలంలో శుక్రవారం తెలుగు తమ్ముళ్లు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పచ్చికాపలం, వెదురు కుప్పం, పాత గుంట, నల్ల వెంగనపల్లి, జక్కి దాన, దేవళంపేట, తిప్పినాయుడు పల్లి సెంటర్లో ఎమ్మెల్యే థామస్ పుట్టినరోజు వేడుకలను తెలుగు తమ్ముళ్లు కేకులు కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. పలువురు ఉద్యోగులు విద్యార్థులకు పుస్తకాలను ఎమ్మెల్యేకు అందజేశారు. పుట్టినరోజు వేడుకల్లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకనాథరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, మీడియా కోఆర్డినేటర్ గురుసాల కిషన్‌చంద్, గంగాధర నెల్లూరు టిఎన్టియుసి అధ్యక్షుడు గాలిబాబునాయుడు, గంటవారిపల్లి సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, గంటవారిపల్లి తెలుగు యువ నాయకుడు బండి విష్ణువర్ధన్ రెడ్డి, టిడిపి నాయకులు పోటుగారి గంగయ్య, బాబురెడ్డి, భాస్కర్, జనసేన నాయకులు యతీశ్వర్‌రెడ్డి, బిజెపి నేత పాముల శేషాద్రికుమార్ పాల్గొన్నారు.





# బలిజ ఉచిత వివాహాల పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోండి



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలో శుక్రవారం మదనపల్లి శ్రీకృష్ణదేవరాయల కాపు సేవలయ సొసైటీ ఆధ్వర్యంలో బలిజల ఉచిత వివాహాల పరిచయ వేదిక నిర్వహించునున్నట్లు మదనపల్లి టీఎస్ నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గంలో ఉన్నటువంటి బలిజ కులస్తులందరూ విచ్చేసి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలిజ కులస్తుల్లో యువతే యువకులు వయసు పెరిగిపోయి తల్లిదండ్రులు బిడ్డల పెండ్లిల్లా కోసం చాలా బాధపడుతున్నారని, యువతి యువకుల పెండ్లి సమస్య తీర్చడానికి మేము గత సంవత్సరం నుంచి కొంతమంది మేధావులతో ఈ విషయాన్ని బలంగా చర్చించి ఈ సమస్యను సంఘ సేవ ద్వారా పరిష్కరించవచ్చని మేధావుల ద్వారా తెలుసుకున్నమన్నారు. ఈ సంఘ సేవకు శ్రీకృష్ణదేవరాయలు కాపు సేవలయ సొసైటీ పేరును నెట్లో వెతికి ఈ సొసైటీ రిజిస్టర్ చేయించి నట్లు తెలిపారు. గత మూడు నెలల వ్యవధిలో ఈ సమస్య పరిష్కారా నికి మదనపల్లి చుట్టు పక్కల బలజ నాయకులను జర్నలిస్టులకు భూస్వాములకు ధనవంతులకు వ్యాపారవేత్తలకు పెళ్లి కాని యువతీ యువకులు పెరిగిన వయసును పెళ్లిళ్ల సమస్యను వీరికి వినిపించినట్లు తెలిపారు. అందరూ మన బలిజ సేవకు సంతోషంగా మా సహాయ సహకారాలు అందిస్తామని తమకు ధైర్యాన్ని ఇచ్చినట్లు తన వెంటనే బలిదా యువత యువకులు పెళ్లి సమస్య వివాహాల పరిచయ వేదికను రాయచోటి, తంబళ్లపల్లి, వాయల్పాడు, మదనపల్లి, పుంగనూరు పల మనేరు, కుప్పం నియోజకవర్గాలలో ఉన్న బలిజ కుటుంబాలకు ఆహ్వా నిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం అన్నమయ్య జిల్లా మదన పల్లి టౌను సిఎస్ఐ జేసీఎం కమ్యూనిటీ హాలు నందు తేదీ 30-6- 20 24న బలిజ ఉచిత వివాహాల పరిచయ వేదికను ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించునున్నట్లు వారు తెలి పారు. బలిజ యువతి యువకులు తల్లితండ్రులు బంధుమిత్రులు ఈ వేదిక ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి పవన్ తేజ, టి లక్ష్మీప్రసన్న ,టి అనూష ,కే రవికుమార్, కుప్పం నుండి శ్రీ సద్గురు యోగి నారాయణ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు అధ్యక్షులు ప్రభాకర్, గోపీనాథ్, సత్యేంద్ర శేఖర్, కంగుంది మంజునాథ్, సోమశేఖర్, అరుణాచలం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆద్వ ర్యంలో ఉపాధి శిక్షనలో బాగంగా కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. శుక్రవారం శ్రీ సరస్వతి శిశు మందిరంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమంలు నిర్వహించారు. అనంతరం నిరుపేదలకు ఆహార చేయూత కార్యక్రమం కింద 15 మందికి పలసరుకు లను అందచేశారు. ఈ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆర్ రవిచంద్ర దాతృత్వంతో నిర్వహించారు. అదే విధంగా 25 మంది పేద గిరిజనులకు చీరల పంపిణీ కార్యక్రమం క్లబ్ సెక్రెటరీ శివయ్య సోదరులు రాము దాతృత్వంతో అందచేశారు. ఈ సందర్భంగా లయన్స్ డిస్ట్రిక్ట్ ఛైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ అధ్యక్షులు రవిచంద్ర ఎన్నో కార్యక్రమాల్ని ప్రభుత్వ పాఠశాల యందు శిశు మందిరం, బాలసదనంలో నిర్వహించడం చాలా సంతోషకరమైనటువంటి విషయమని అధ్యక్షుని కోరిక మేరకు ఈటీంని నెక్స్ట్ ఇయర్లో కూడా కంటిన్యూ చేసే విధంగా క్లబ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిస్టిక్ ఛైర్మన్ మల్లెమాల మురళిరెడ్డి రామ్మోహన్ ట్రెజరర్ వీరేంద్రనాథ్ పాస్ట్ ప్రెసిడెంట్లు ఎస్వీఎల్ ప్రసాద్ జక్కం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ లయన్ చెంచు రామయ్య కళ్యాణ సాయి రూపేష్ రెడ్డి మదనమేటి రమణయ్య పాల్గొన్నారు.



## మెకానిక్ మునిరెడ్డికి ఆర్థిక సాయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రమాదవ శాత్తు గాయాలపాలై వైద్య చికిత్స పొందుతున్న తిరుపతి టూవీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, మెకానిక్ ఆవుల మునిరెడ్డికి అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.10 వేలు ఆర్థిక సాయాను అందించారు. గురువారం ఇంటి వద్ద ప్రమాదవ శాత్తు కింద పడి ముక్కు పాక్చర్, దంతాలు దెబ్బతినడంతో ప్రవేటు ఆసు పత్రిలో వైద్య చికిత్స పొందారు. అసోసియేషన్ అధ్యక్షుడుగా ఆవుల మునిరెడ్డి మెకానిక్ కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేయడంతో పాటు ప్రమాదాలకు, అనారోగ్యాలకు గురైన ఎందరో కార్మికులకు అసోసియేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించి వారి కుటుం బాలకు భరోసా ఇచ్చారు. ప్రస్తుతం ఆయన ప్రమాదంతో వైద్య చికిత్స పొందుతున్న నేపథ్యం లో అసోసియేషన్ నేతలు, సభ్యులు స్పందించి ఆర్థిక సాయం అందించి భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం అందించిన వారిలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మల్లీశ్వరన్, కార్యదర్శి జలంధర్, కమిటీ ఇన్చార్జ్ సోము, గురు ఆచారి, కృష్ణారెడ్డి, బాలాజీ యూనియన్ ప్రతినిధి పల్సర్ భాషా ఉన్నారు.



## రిజిస్ట్రార్ చంద్రయ్యకు శుభాకాంక్షలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతనంగా బాధితులు చేపట్టిన ఇన్చార్జి రిజిస్టర్ చంద్ర య్యకు ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘాల నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శు క్రవారం రిజిస్టర్ ఛాంబర్‌లో ఆయనను విద్యా ర్థి సంఘ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువుతో సత్కరించి శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ, పీజీ రీచర్చి విద్యార్థి సంఘ నేతలు కలర్ ప్రెసిడెంట్ మురళి, మాదిగ జన సైన్యం ఫౌండర్ ప్రెసిడెంట్ సుధాకర్, భారతీయ దళిత విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు కొండా యుగంధర్, భారతీయ దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్, సుకుమార్ రెడ్డి, ప్రభు ఉన్నారు.

## ఉపాధ్యాయుడు గుర్రప్ప సేవలు మరువలేనివి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోరి కేఎం పురం పంచాయతీలో ఉన్న జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయు లుగా పనిచేస్తున్న గుర్రప్ప పదవి విరమణ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్, మనోజ్ కుమార్ మాట్లాడుతూ 36 సంవత్సరాలు పాటు ఉపాధ్యాయులు ఇతను చేసిన సేవలు మరువ లేవన్నారు. అనంతరం ఉపాధ్యాయ బృందం బంధువులు మిత్రులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్య శాఖ అధికారులు బాబయ్య, తిరుమల రాజు, నమశ్శివాయ, శ్రీదేవి, ఏపీటీఎఫ్19 48 రాష్ట్ర కార్యదర్శి చంగల్రాయి మందడి, అధ్యక్షులు కిరణ్, మధు సుధన్ రెడ్డి, ఎస్ ఎస్ నాయుడు, ప్రధానోపాధ్యాయులు కేశవులు, రమేష్ గోవిందయ్య చంగల్ రాజు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయిని, విద్యార్థిని విద్యార్థులు బంధుమిత్రులు పాల్గొన్నారు.



## రైతులు పండు ఈగ నుండి మామిడికాయలను కాపాడుకోవాలి



**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలో మామిడి తోపులో ఇంకా కాయ కోయకుండా ఉన్న రైతులు ముఖ్యంగా రకాలు (నీలం) ఉన్న వారు పండుఈగ వల్ల నష్టం జరగకుండా పండు ఈగ బుట్టలను ఖచ్చితంగా వాడుకోవాలి. ఈ 2024 వ సంవత్సరం కొద్దిమాత్రమే పంట ఉంది కాబట్టి ఉన్న పంటను కూడా నష్టపరిచే ఈ పండు ఈగ నుండి పంటను కాపాడుకోవాలి. ఎకరాకు 6 నుండి 8 పండు ఈగ బుట్టలను పెట్టుకోవాలి. బుట్టలోని చెక్క ముక్క పైన ఏదైనా పురుగుమందును 4-5 చుక్కలు వేసుకోవాలి. బుట్టలను భూమి నుండి 3-4 అడుగుల ఎత్తులో కట్టుకోవాలని మండల ఉద్యాన శాఖ అధికారి సాగరిక తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్ జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకు న్నారు. మొదట ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కేక్ కట్‌చేసి కార్యకర్తలకు నాయకులకు స్వీట్ పంచి పెట్టారు. మండల పార్టీ అధ్య క్షులు చంగల్రా యాదవ్. ప్రధాన కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షు లు నాగేశ్వరరాజ, మాజీ డిఎల్‌డిఏ చైర్మన్ తిరుమలనాథ్, బీసీ సెల్ నాయకులు రవి యాదవ్, రాధాకృష్ణ యాదవ్, దస్తగిరి, వాసుదేవ రెడ్డి, జగన్నాథం, మాదిరాజు జనార్దన్ రాజు, మురళీకృష్ణ, జనసేన నియోజకవర్గ బాధ్యులు యుగంధర్, జనసేన పార్టీ నాయకులు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు, మండల స్థాయి అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు రక్షక సిబ్బంది వైద్య సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది వెలుగు సిబ్బంది ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# నేటి నుంచి జాతీయ స్థాయి ఏకపాత్రాభినయ పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సుబ్బరాజు నాట్య కళాపరిషత్ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో శని, ఆదివారం రెండు రోజుల పాటు జాతీయ స్థాయి ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ పరిషత్ అధ్యక్షుడు కోనేటి సుబ్బరాజు తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం ఉదయ 10 నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఏకపాత్రాభియ పోటీలు ఉంటా యన్నారు. అనంతరం రాత్రి 7 గంటలకు పార్వతీ కల్యాణం పౌరాణిక పద్యనాటక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. అలాగే ఆదివారం ఉదయం 10 మంది సాయంత్రం 6 గంటల వరకు ఏకపాత్రాభియ పోటీలు అనంతరం బూడిద సాంఘీక నాటక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ జాతీయ స్థాయి పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 100 మంది. ప్రముఖ కళాకారులు హాజరై వివిధ రూపాలలో వైవిధ్య భరిత నటనతో ఏకపాత్రాభినయాన్ని అభినయించి ప్రేక్షకులను అలరించనున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, అధ్యక్షులు



మబ్బు సూర్యనారాయణ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, నవీన్ కుమార్ రెడ్డి, చిన్నంగారి రమణ, గుండాల గోపీనాథ్ రెడ్డి పాల్గొంటారన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ముగింపు రోజైన ఆదివారం రాత్రి నిర్వహించే బహుమతి ప్రధానోత్సవంలో బహుమతులు అందజే యనున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు అత్యంత వేడుకగా జరిగే ఈ పోటీలకు ప్రజలు, కళాకారులు, కళాభిమాను అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సుబ్బరాజు నాట్య కళాపరిషత్ ఉపాధ్యక్షులు గోపాలరావు, శాంబోలు హరినాథ్, సహాయ కార్యదర్శి మునిసుబ్రమణ్యం, చంద్రబాబు, కన్నప్పగారి కేశవులు రెడ్డి పాల్గొన్నారు.

# యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వి యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. శు క్రవారం ఎస్.ఎఫ్.ఐ యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శి నాగేంద్ర, వినో ద్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి అక్బర్, రవి నూతన ఇంచార్జ్ రిజిస్ట్రార్ చంద్రయ్యను ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి అభినం దనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ హాస్టల్లో సమస్య లపై రిజిస్టర్‌కు వివరించారు. మెస్ కమిటీ వేయకుండా అధికారులే టెండర్స్ వేసుకొని నాణ్యమైన భోజనం అందించడం లేదని నాయ కులు తెలిపారు. హాస్టల్ లో ఎక్కువ ఫీజులు కట్టించుకున్నంత శ్రద్ధ హాస్టల్ సమస్యలు తీర్చడంలో హాస్టల్ నిర్వహణ అధికారులు విఫలం చెందరని విమర్శించారు. వైఫై అందుబాటులో లేకపోవడంతో యూని వర్సిటీ విద్యార్థులు ఆన్లైన్ క్లాస్‌లు, విద్యా పరమైన సిరీస్ చూడకుండా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే హాస్టల్ సమస్యలు పరిష్కరిం చాలని కోరారు. అలాగే నూతన డిగ్రీ అడ్మిషన్స్ మొదలవుతున్న సంద



ర్భంగా ప్రైవేట్ కళాశాలలో యూనివర్సిటీ నామ్స్‌ను పక్కన పెట్టి ఇష్టా నుసరంగా అక్రమంగా ఫీజులు వసూల్ కు పాల్పడుతూ, బుక్స్, స్టేషనరీ పేర్లతో, ఎగ్జామ్స్ ఫీజులు యూనివర్సిటీ ఫీజులకంటే రెండింతలు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అలాంటి కళాశాలలపై విచారణ చేసి గుర్తింపు రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు భార్గవ్ సాయి, కిరణ్, వీరేష్, చైతు పాల్గొన్నారు.

## కత్తిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తనిఖీ చేసిన జిల్లా మలేరియా అధికారి

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండలం కత్తిరి పల్లిలో ఉన్న మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారి రామచంద్రారెడ్డి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా మతోస్తవం లో బాగంగా ఆయన ఈరోజు కత్తిరిపల్లి దళితవాడలో తనిఖీ నిర్వహించారు. గ్రామంలో



అక్కడ లార్వా సంబంధించిన లార్వా కంటైనర్స్ అన్నిటిని పరిశీలించి ప్రజలకు లార్వా గురించి అవగాహ కల్పించడం జరిగింది. లార్వాలు మూడు దశలలో దోమగా మారే దాని గురించి ప్రజలకు అవగాహన కల్పించి వీటిని నుంచి జాగ్రత్త పొందవలసిందిగా ప్రతి ఒక్కరికి తెలియజేయడమైనది. ఈ రెండు మాసాలు కూడా యాంటీ మలేరియా, డెంగ్యూ మాసోస్తవాలు జరుగుతున్నందున ప్రతి ఒక్కరు కూడా ఫ్రైడే డ్రైడే పాటించి ప్రతి శుక్రవారం కూడా నీరు నిల్వ ఉన్న తొట్టేలను శుభ్రపరచి ఒక గంట సేపు ఆరబెట్టి ఆ తరవాత వాడుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వాటర్ పైప్ లైన్ లీకేజి ఎక్కడైనా ఉన్నట్లైతే వెంటనే పంచాయతీ సెక్రెటరీకి తెలియపరచి మరమ్మతు చేయించాలని,శుభ్రత పాటించవలసిందిగా తెలియజేసి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సబ్ యూనిట్ ఆఫీసర్ మోహన్ బాబు, సి హెచ్ ఓ రాజేశ్వరి, ఆరోగ్య పర్యవేక్షకులు త్యాగు, చంద్ర వల్లి, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతి

**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్ :** అనుమానస్ప దంగా ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శు క్రవారం తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దామినేడు ఇందిరమ్మ కాలనీలో చోటుచేసు కుంది. తిరుచానూరు సిఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం అంకంపల్లికి చెందిన రమేష్ (26) తిరుమలలో ఓ షాపులో పనిచేస్తూ దామినేడు ఇందిరమ్మ గృహాలలో సురేష్ కుమార్ తో కలిసి ఉంటున్నారని చెప్పారు. గురువారం రాత్రి కడుపునొప్పి ఉందని తోటి స్నేహితుడికి సమా చారం ఇచ్చినట్లు తెలిపారు. కడుపు నొప్పి తగ్గక పోవడంతో శుక్రవారం మధ్యాహ్నం అంబులెన్స్ లో తరలిస్తుండగా మృతి చెందినట్లు గుర్తిం చారు. మృతుడి ఆధార్ కార్డు ఆధారంగా బంధువులకి సమాచారం అందించామన్నారు. బంధువులకు ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిరుచానూరు సిఐ వెల్లడించారు.



## 1వ తేదీ ఇంటి వద్దే పెన్షన్ల పంపిణీ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం వారి ఆదేశానుసారం ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. మండలంలో నందు ఎన్టీఆర్ భరోసా ఫించన్లు 01.07.2024 వ తేది సోమవారం ఉదయం 6.00గం ల నుండి సచివాలయ సిబ్బంది ద్వారా ఫించను దారుల ఇంటి వద్దనే పంపిణీ చేయబడును. కావున ఫించనుదారులు ఎవరుకూడ సచివాలయ ముల వద్దకు రావలసిన అవసరము లేదు అన్నారు. శాంతిపురం మండలంలో మొత్తం ఎన్టీఆర్ భరోసా ఫించన్లు 8247 మందికి గాను 5కోట్ల 58లక్షల 86 వేల రూపాయలు సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయబడును అన్నారు.

# తిరుమలవాసుల మేలు మరువలేను

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత ఎన్నికల్లో తన విజయానికి కృషి చేసిన తిరుమలవాసుల మేలు మరువలేనిదని, జీవితాంతం వారికి రుణపడి ఉంటానని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామి సన్నిధి నుంచి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శ్రీకారం చుట్టారు. శుక్రవారం తిరుమల బాలాజీనగర్ కమ్యూనిటీ హాల్‌లో స్థానికులతో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి టిటిడి,పోలీస్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు హాజరైయ్యారు. పలువురు స్థానికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వినతి పత్రాలను స్వీకరించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు వాటి ఇచ్చి వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

**తిరుమలవాసుల సమస్యలను పరిష్కరిస్తా..**

తిరుమల బాలాజీ నగర్ సమ్యలను మూడు ఫేజ్‌లలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రకటించారు. మొదటి ఫేజ్‌లో పెండింగ్‌లో ఉన్న 604 ఇళ్ళకు నీటి కొలాయిలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తొంభై రోజుల్లో నీటి కొలాయిలను బాలాజీ నగర్‌వాసులకు ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీ, కల్వర్టులు, కాలువలను రెండో ఫేజ్ కింద ఏర్పాటు చేస్తామన్నారు. పద్మవిభూషణ్ చిరంజీవి ప్రారంభించి పూర్తికాని ఇళ్ళ స్లాబ్ పనులను మూడో ఫేజ్ కింద పూర్తి చేస్తామని ఆరణి శ్రీనివాసులు చెప్పారు. చిరంజీవి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 1060 ఇళ్లకు గాను 126 ఇళ్లకు స్లాబ్ వేశారని, సొంతంగా 450మంది స్లాబ్ వేసుకున్నారని మిగిలిన వాళ్ళకి త్వరలోనే స్లాబ్ వేయిస్తామన్నారు. చిరంజీవి ప్రాతినిథ్యం వహించిన తిరుపతి స్థానం నుంచి తాను భారీ మెజార్టీతో గెలవడానికి తిరుమల స్థానికుల మద్ధతు ఎనలేనిదన్నారు. తనపై తిరుమల స్థానికులు చూపిన అభిమానాన్ని జీవితంలో మరిచిపోలేనని చెప్పారు.

**కంచె ఏర్పాటుకు అంచనాలను తయారు చేయండి..** క్రూరమృగాల సంచారంతో ఇబ్బంది లేకుండా బాలాజీ నగర్ చుట్టూ అటవీ ప్రాంతంలో ఇనుప కంచె ఏర్పాటు చేసే ప్రతిపాదనకు అంచనాలు తయారు చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. అలాగే బాలాజీ నగర్‌లో చెత్తాచెదారం కనపడకుండా చర్యలు తీసుకోవాలని నెలలోపు పారిశుద్ధ సమస్య పరిష్కరించాలని స్పష్టం చేశారు. చదవుకున్న యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించేందుకు తన వంతు కృషి చేస్తామని చెప్పారు. స్థానికుల సమస్యలను జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని తెలిపారు. స్థానిక సమస్యల పరిస్కారానికి టిటిడి నిధులను వినియోగించుకునే విషయమై పవన్ కళ్యాణ్, చంద్రబాబునాయుడుల దృష్టికి తీసుకెళ్ళి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పుడ్ కోర్ట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బాలాజీ నగర్‌లో ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీటీడీ, రెవెన్యూ, ఫారెస్ట్, ఇంజినీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు. టీడీపీ నాయకుల కెవెన్ ప్రసాద్, కేశవులు, వెంకట్, జనసేన నాయకులు పగడాల మురళీ, రమణ, లోకేష్, జీవా, సుధ, పవన్, భాస్కర్, మంజు, కుమార్, విక్కీ, వైష్ణవి, తులసి పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చర్యలు చేపడుతాం

**డీఎంఓ శ్రీనివాసులు**

**సూర్య కథనానికి స్పందన**




**వి.కోట, మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగు చర్యలు చేపడుతామని డీఎంఓ డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం "వణికిస్తున్న విషజ్వరాలు" అన్న శీర్షికన నేటిదినపత్రిక సూర్యలో కథనం వెలవడింది. దీనికి స్పందించిన డీఎంఓ శ్రీనివాసులు వి.కోట ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిపై ఆరా తీశారు. క్షేత్రస్థాయి వైద్యులు సిబ్బంది తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు రోగాలబారిన పడుతుంటే ముందస్తు అప్రమత్తత చర్యలు ఏం తీసుకున్నారంటూ సిబ్బందిని నిలదీశారు. ఆస్పత్రిలో రికార్డులను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్యసేవలను తెలుసుకున్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండల అధికారులతో సమావేశమై సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తతకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, యు.ఆర్.డి వైద్య సిబ్బంది, హరినాథ్ పాల్గొన్నారు.







# గంజాయి కేసులో నిందితుడి అరెస్ట్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంజాయి కేసులో ముద్దాయిని అరెస్టు చేసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పలమనేరు అర్బన్ సీఐ చంద్రశేఖర్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. విశాఖపట్నంకి చెందిన ముద్దాయి ఎస్ కాశీనాథ్ అలియాస్ కాశీని చిత్తూరు తిరుపతి జాతీయ రహదారిలోని కాణిపాకం క్రాస్ వద్ద అతనిని పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఏడిజె చిత్తూరు వారి ముందు రిమాండ్ నిమిత్తం హాజరపరచగా 15 రోజులు జ్యుడీషియల్ కస్టడీ మంజూరు చేయడమైనది. ఈ కేసులో ముందుగానే 6 మంది ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం అయిందని పోలీసులు తెలిపారు.

## కలవగుంట శివాలయంలో

# గుప్తనిధుల తవ్వకాలు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కలవగుంటా గ్రామంలో శివాలయంలో గుర్తు తెలియని దుండగులు గురువారం రాత్రి గుప్త నిధుల తవ్వకాలను చేపట్టాలని ఆలయ అర్చకులు కార్తీక్‌శర్మ శుక్రవారం పెనుమూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అర్చకుల సమాచారం మేరకు గత కొంత కాలంగా గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపడుతూ ఆలయంలోని విగ్రహాలను ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. గత 15లో క్రితం ఇదేవిధంగా ఆలయంలోని విగ్రహాలను గ్రహణం జరిగాయని పోలీసులకు తెలిపారు. దీనిలో భాగంగా గురువారం రాత్రి ఆలయ ఆవరణలో ఉన్న గణపతి విగ్రహంవద్ద తవ్వకాలు చేపట్టారు. అదేవిధంగా విగ్రహాన్ని పగలగొట్టి విగ్రహం తరలించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పెనుమూరు పోలీస్‌లకు అర్చకులు ఫిర్యాదు చేయడంతో చిత్తూరు డిఎస్పి రాజగోపాల్, సీఐ కుల్లాయప్ప, పెనుమూరు ఎస్సై లోకేష్ తన సిబ్బందితో ఆలయ ప్రాంగణంలోని పరిసర ప్రాంతాల్లో పరిశీలించారు. ఆలయాల్లో గుప్తనిధుల తవ్వకాలు చేపడుతున్న వారిపై ప్రత్యేక నిఘాట్చేపట్టి కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

**ప్రాంతీయ ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా చేయండి**

**జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్**



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** నగరి ప్రాంతీయ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలుఅందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరి ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరి ఏరియా ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. దీనితోపాటు ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణను పక్కాగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వాసుపత్రులలోనే సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. ఇందుకు గాను క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు గర్భిణీల ఆరోగ్య స్థితిగతులపై పూర్తి అవగాహన ఏర్పరచుకొని వారికి అవసరమైన పూర్తి వైద్య సేవలు సకాలంలో అందించాలన్నారు.మాత శిశు సంరక్షణలో భాగంగా శిశు మరణాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆరోగ్యశ్రీ నిధుల కింద పేదవారికి చేయవలసిన రక్త పరీక్షలు చేసేందుకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేయాలన్నారు. చంటి పిల్లలకి అవసరమైన మందులను ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలన్నారు. ప్రాంతీయ ఆసుపత్రి నందు రోజుకు ఓపిలో భాగంగా 500-600 మంది రావడం జరుగుతుందని, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ పీడియాట్రిక్ కేసుల ఎక్కువగా రావడం జరుగుతుందని, ప్రాంతీయ ఆసుపత్రిలో గైనకాలజిస్టు-3 జనరల్ సర్జన్-1, జనరల్ మెడిసిన్-2, పీడియాట్రిక్-1, డెర్మటాలజీ-1, ఈఎన్‌టి-1, అస్తీషియా-2, ఆప్తమాలజీ -1వీటితో పాటు డెంటల్ డాక్టర్-1, సివిల్ అసిస్టెంట్ సర్జన్ లు-3, పేథాలజిస్ట్-1, బ్లడ్ స్టోరేజ్ సెంటర్ అందుబాటులోకలదని డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్ కలెక్టర్‌కి వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రాంతీయ ఆసుపత్రిలోని గైనిక్, క్యాజువాలిటీ, ఐసీయూ, మెడికల్ వార్డు, లేబర్‌వార్డు, జనరల్ సర్జరీవార్డు, సిజేరియన్, ఫ్యామిలీ ప్లానింగ్ వార్డులను పరిశీలించారు. ఈ పర్యటనలో మెడికల్ సూపరింటెండెంట్ డా.ప్రభావతి, ఆర్ఎంఓ డా.కార్తికేయన్, డాక్టర్లు, ల్యాబ్, ఇతర సిబ్బంది ఉన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## బాలాజీ సూపర్ మార్కెట్ పై ఆర్డీవోకు ఫిర్యాదు



**పలమనేరు మేజర్‌న్యూస్ :** పలమనేరు పట్టణంలో ఉన్న బాలాజీ కోపరేటివ్ సూపర్ మార్కెట్ పై ఆర్డీవో మనోజ్ రెడ్డికి ఫిర్యాదు రావడంతో ఆయన స్పందించి డి ఎల్ సి ఓ, సంయుక్తంగా వెళ్లి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. బాలాజీ కోపరేటివ్ సూపర్ బజార్ మార్కెట్ పై ఇలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే రికార్డులు సక్రమంగా నిర్వర్తించాలనితెలియజేశారు.

## సముద్రాల సులక్షణ పద్మజకు డాక్టర్ ప్రదానం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాల యం గృహ విజ్ఞాన శాస్త్ర పరిశోధక విద్యార్థిని సముద్రాల సులక్షణ పద్మజాకు విశ్వవిద్యాలయం డాక్టర్ ప్రధానం చేసింది. గృహ విజ్ఞాన శాస్త్ర రిటైర్డ్ ప్రొఫెసర్ ఏ జ్యోతి పర్యవేక్షణలో డయాబెటిస్, మెల్లిటీస్ ఇన్ అర్లీ అడల్ట్స్ డైటరీ మేనేజ్మెంట్ (ఏజ్ గ్రూప్ 22-40 ఇయర్స్) అనే అంశంపై నేచురల్ ఫుడ్స్ ను దాల్చిన చెక్క, గుమ్మడికాయ గింజలు, స్పైరూలీన, లక్ష్మణ ఫలం ఆకులు క్రమమైన పద్ధతుల ఉపయోగించి డయాబెటిస్ ను అదుపు చేయడానికి పరిశోధన చేసి గ్రంథం సమర్పించారు. ఇందుకు ఎస్ సులక్షణ పద్మజాకు విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం డాక్టరేట్ ను ప్రధానం చేస్తూ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ జీవనజ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహ విజ్ఞాన శాస్త్ర ప్రొఫెసర్స్, విద్యార్థులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా ఎంపీడీవో విద్యాసాగర్ పదవీ విరమణ



**పలమనేరు మేజర్ న్యూస్:** మదనపల్లి రోడ్డు లో ఉన్న ఏవీసీ కళ్యాణ మండపంలో శుక్రవారం మధ్యాహ్నం పలమనేరు ఎంపీడీవో విద్యాసాగర్ తోపాటు ఈఓఆర్‌డి గిరిధర్ ఇద్దరూ పదవి విరమణ పొంది నారు. అనంతరంఎంపీడీవో విద్యాసాగర్ మాట్లాడుతూ తాను ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాననితెలిపారు.అనంతరం ఉద్యోగస్తులందరూ వచ్చి ఎంపీడీవో విద్యాసాగర్ కు, ఈవో ఆర్ డి గిరిధర్ కు పూల బొకే అందించి శాలవాళ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లీలారాణి,జడ్పిటిసి మల్లికా రంగనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రామచంద్ర నాయుడు,సింగల్ విండో చైర్మన్ రాజారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి ఏడి అన్నపూర్ణాదేవి,ఏవో సంధ్య, బైరెడ్డిపల్లి ఇంచార్జ్ ఎంపీడీవో రాజేష్,అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ను కలసిని తిరుపతి నేతలు



**తిరుపతి కల్చరల్ మేజర్ న్యూస్:** టిడిపి రాష్ట్ర నూతన అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కు తిరుపతి నేతలు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం కేంద్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన తరువాత, పోలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యతో కలసి అభినందించారు. కలసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి, అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రా రెడ్డి, సూరా లోకేష్ రెడ్డి, మల్లిఖార్జున్ గౌడ్ తదితరులు ఉన్నారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని తెలిపారు.

## నేడు జరిగే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయండి..



**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరు పట్టణంలోని జెవిళి వీధి నందుగల సీనియర్ సివిల్ కోర్ట్ లో జాతీయ లోక్ అధాలత్ ను జూన్ 29 వ తేదీన శనివారం ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని ఈ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు న్యాయవాదులు పోలీసులు శాఖలు కలసి విజయవంతం చేసేందుకు తోడ్పడాలని పలమనేరు సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... పట్టణ పరిధిలోని సీనియర్ సివిల్ కోర్టు నందు జాతీయ లోక్ అదాలత్ ను 29వ తేదీన శనివారం చేపడుతున్నమన్నారు. ఇందులో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్నపలు కేసులను న్యాయవాదులు పోలీసులు సమన్వయంతో కలిసి కేసుల పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ యాదవ్ కు సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాస్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బీసీలు పట్ల చూపుతున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నందమూరి తారకరామారావు నుంచి నేటి వరకు పార్టీలో అత్యధికంగా వేడుకబడిన వర్గాలకు ప్రాధాన్యతనిస్తున్నారని అభిప్రాయపడ్డారు.

## శ్రీవారి సేవలు పునఃప్రారంభించాలి : చీర్ల కిరణ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారికి ఇష్టమైన ప్రతి సోమవారం నిర్వహించే విశేష పూజ, బుధవారం నిర్వహించే సహస్ర కలశాభిషేకం సేవలను మళ్లీ పునఃప్రారంభించాలని టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ కోరారు. శుక్రవారం ఆయన టీటీడీ పరిపాలనా భవనంలో విలేకర్లతో మాట్లాడారు. శ్రీవారికి ఎంతో పీతిపాత్రమైన కళ్యాణోత్సవం లడ్డు, వడ్డ కౌంటర్‌లు గతంలో ఆలయంలో ఉండేదని, ఆ కౌంటర్ బయట ఏర్పాటు చేయడం వల్ల ప్రసాదాలు పవిత్రులకు భంగం కలుగుతుందన్నారు. గతంలో ఉన్న విధంగా శ్రీవారి కళ్యాణం పెద్ద లడ్డు, వడ కౌంటర్‌లను ఆలయంలోకి తరలించి వాటి పవిత్రతను కాపాడాలని కోరారు. శ్రీవారికి ఎంతో ఇష్టమైన ప్రతి సోమవారం నిర్వహించే విశేష పూజ, బుధవారం నిర్వహించే సహస్ర కలశాభిషేకం సేవ, శుక్రవారం నిర్వహించే నిజపాద దర్శనం సేవ, రోజూ నిర్వహించే వసంతోత్సవం సేవలను విగ్రహాలు అరిగిపోతున్నాయని నిలిపివేశారని, ఈ సేవలను తిరిగి పునః ప్రవేశపెట్టాలని కోరారు. శ్రీవారి అర్చన అనంతర దర్శనం నిలిపివేసి భక్తులకు ఆ సేవాభాగ్యాన్ని దూరం చేశారని, ఈ సేవలను కొనసాగించాలన్నారు. గతంలో ఉన్న విధంగా వీఐపీ బ్రేక్ దర్శనం సమయాలను మార్పు చేసి భక్తులకు మేలు చేయాలన్నారు. అలాగే గతంలో ఉన్న విధంగా సాయంత్రం సమయంలోనూ బ్రేక్ దర్శనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

## పూర్వ వైభవానికి కృషి చేస్తా - ఎమ్మెల్యే



**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 19 79 సంవత్సరంలో బస్సు డిపోను స్థాపించామన్నారు. పలమనేరు ఆర్టీసీ డిపో నెంబర్ వన్ స్థానంలో ఉండేది అన్నారు. ఇక్కడ ఉన్న బస్సులను గతంలో ఉన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరుకు బస్సులను తరలించారు అన్నారు. కుప్పంలో ఉన్న పాత బస్సులను పలమనేర్ డిపోకు తరలించారు. రెండు రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటక ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ జంక్షన్ ప్రాంతంగా ఉండేది అన్నారు. ప్రస్తుత మాజీ మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొత్త బస్సులను తీసుకురాకుండా ఉన్నారన్నారు. పలమనేరు డిపోలో 87 బస్ సర్వీసులు గాను ప్రస్తుతం 47 సర్వీసులు తిరుగుతున్నాయన్నారు. మదనపల్లిడిపో కున్న మంచి పేరు అలాగే పలమనేరు డిపో కూడా తీసుకురావడానికికృషి చేస్తానన్నారు. ప్రస్తుత రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్ రెడ్డి, కిషోర్ గౌడ్, కుట్టి, జగదీష్ నాయుడు, ఆర్‌వి బాలాజీ, అమర్నాథరెడ్డి, ఖాజా, గిరి, రంగనాథం,తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ పుట్టినరోజు వేడుకలు

**ఎస్ ఆర్ పురం మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గం పరిధిలో వాడవాడల్లో గంగాధర నెల్లూరు టిడిపి ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పుట్టినరోజు వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు, అధికారులు, అభిమానులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. టిడిపి శ్రేణులు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించి భారీ కేకులు కట్ చేసి పుట్టినరోజు శు



భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ పురం మండలం చొక్కా మడుగు గ్రామంలో మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు అధ్యక్షతన నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు దీన్ని ప్రారంభించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఎస్ఆర్ పురం మండలంలో టిడిపి శ్రేణులు మేళ తాళాలతో కోలాటాల నడుమ కనుల పండగ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు భాస్కర్ నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య,దాము,రాజశేఖర్ నాయుడు, నిరంజన్ రెడ్డి,హేమాద్రి యాదవ్ , బాలాజీ నాయుడు, నాగరాజు మధు, రమేష్, చంద్రబాబు రెడ్డి, సూరి రెడ్డి గురునాథం జీవన్ కుమార్, కార్యకర్తలు ,అభిమానులు తదితరులు ,పాల్గొన్నారు.

## చిరుధాన్యాల పంటల పెంపు పోషక విలువల పటిష్ఠ లక్ష్యం

**అధిక దిగుబడి వంగడాలను రైతులకు అందిస్తాం**
**: ఐకార్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ తిలక్ రాజ్ శర్మ**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** చిరుధాన్యాల పంటల ఉత్పాదకం పెంచడంతోపాటు పోషకాహార భద్రత మరింత పటిష్ట లక్ష్యంగా ముందుకు సాగాలని ఐకార్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ తిలక్ రాజ్ శర్మ పిలుపునిచ్చారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, భారత వ్యవసాయ పరిశోధన మండలి, ధాన్యాల పరిశోధన సంస్థ హైదరాబాద్ వారి సమితి ఆధ్వర్యంలో పశువైద్య విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో రెండు రోజులపాటు నిర్వహించిన అఖిల భారత చిరుధాన్యాల పరిశోధన సదస్సు శుక్రవారంతో ఘనంగా ముగిసింది. ఈ రెండు రోజులు చిరుధాన్యాల పరిశోధన సదస్సు సందర్భంగా పలు తీర్మానాలు, కార్యచరణ ప్రణాళికలను రూపొందించారు. గత ఏడాది దేశవ్యాప్తంగా చిరుధాన్యాల పంటలను పరిశోధన ఫలితాలను విశ్లేషించుకోవడంతోపాటు రాబోవు సంవత్సరంలో చేపట్టబోయే పరిశోధనల గురించి విపులంగా చర్చించారు. ఐకార్ డిప్యూటీ జనరల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ తిలక్ రాజ్ శర్మ మాట్లాడుతూ దేశంలోని వివిధ మెట్ట ప్రాంతాలలో, వర్షాభావ ప్రాంతాలలో పండించే రైతులకు సరికొత్త వంగడాలను అందించేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారన్నారు. దేశంలోని వివిధ వాతావరణ పరిస్థితులను అనుగుణంగా చీడపీడలను తట్టుకొని, అధిక దిగుబడితో పాటు అధిక పోషక విలువలు కలిగిన రకాలను, వంగడాలను వివిధ రాష్ట్రాలలో సాగు చేయడానికి ఐకార్ తరుపున సిఫారసు చేస్తున్నామన్నారు. చిరుధాన్యాలలో నూతన వంగడాలను, రకాలను తమ విస్తృత పరిశోధన ద్వారా సరికొత్త వంగడాలను తీసుకువచ్చిన పరిశోధన కేంద్రాన్ని జాతీయస్థాయిలో ప్రతిభను ఆధారంగా ఘనంగా సత్కరించి నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. చిరుధాన్యాల పంటల్లో వచ్చే తెగుళ్ళకు పురుగులకు హాట్స్పాట్ గుర్తించాలని, నూతన వంగడాలని ఎక్కువ విస్తీర్ణంలో సాగులోకి తేవడం, ప్రతి పరిశోధన స్థానంలో ఫలితాలను డేటా బేస్ లో పొందుపరచడం వంటివి క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ఈ రెండు రోజుల జాతీయ స్థాయి సదస్సులో చిరుధాన్యాల పరిశోధన ఫలితాలు చిరుధాన్యాల పంటలలో ఉత్పత్తి, ఉత్పాదకను పెంచే వివిధ రకాల వంగడాల గురించి చర్చించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఆహార భద్రత, పోషక విలువల భద్రత సాధించే దిశగా పరిశోధనలు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఈశ్వరరామిరెడ్డి డాక్టర్ తార సత్యవతి, డాక్టర్ మధుసూదన, డాక్టర్ శారదా జయలక్ష్మి దేవి, డాక్టర్ ఎస్ కె ప్రధాన్, డాక్టర్ పివి సత్యనారాయణ, దేశంలోని వివిధ పరిశోధనా కేంద్రాల నుంచి విచ్చేసిన వ్యవసాయ, చిరుధాన్యాల శాస్త్రవేత్తలు, తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం అసోసియేట్ డీన్ డాక్టర్ సుమతి, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

